

బంజారాహిల్స్ లోని బంజారా భవన్‌లో ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి సీతక్క, తదితరులు



హైదరాబాద్ వార్త

# ఆపరేషన్ దూల్‌పేట

## -ఎక్సైజ్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు

**గోషామహల్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ఒకప్పుడు గుడంబాకు అడ్డగా పేరుగాంచిన దూల్‌పేటలో ప్రస్తుతం గంజాయికి నిలయంగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దూల్‌పేటలో గుడంబాను అరికట్టింది. కాని గుడంబా స్థానంలో గంజాయి అమ్మకాలకు అడ్డగా మారింది. అసలు ఏళ్ల తరబడి గుడంబానుతెలంగాణ ఎక్సైజ్‌శాఖ, అబ్కారీ టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విస్తృత్తంగా దూల్‌పేట పరిసర ప్రాంతాలల్లో కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా గుడంబాను నిర్మూలించారు. దూల్‌పేటలోనే కాకుండా నగరంలో గుడంబాను వేర్లను పూర్తిగాతొలగించినప్పటికి, వాటి స్థానంలో గంజాయి అనే కలుపు మొక్క పెరిగి యువకులను బానిసలుగా మార్చివేస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాలలో10 సంవత్సరాల కాలంలో విచ్చలవిడిగా గంజాయి కిరణాషాపులో చాకెట్ల మాదిరిగా దొరుకుతుందనే సంశయం లేదు. గంజాయికి కళాశాలల్లో చదువుకునే యువకులు, అత్యధికంగా అలవాటు పడుతున్నారని ఎక్సైజ్ పోలీసుల విచారణలో తెలిందీ. అడుగుడుగునా గండం, దూల్‌పేట గంజాయికి సుడిగుండగా మారింది. గత ప్రభుత్వ కాలంలో ఎక్సైజ్ పోలీసులు తూతుమంత్రగా దాడులు నిర్వహించి అడపదడపాగా గంజాయి సరఫరాదారులను, అమ్మకందారులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసి జైల్‌కు తరలించే వారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గంజాయి నిర్మూలనకై చాలెంజ్‌గా తీసుకుంది. ఏది ఏమైనప్పటికి తెలంగాణ రాష్ట్రంలో గంజాయిన్ని పూర్తిగా నిర్మూలించేందుకుగాను ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలకు పూర్తి అధికారాన్ని ఇచ్చారు. ముఖ్యంగా నగరానికి ఎక్కడి నుంచి గంజాయి వస్తుందో వాటి మూలాలను తెలుసుకుని ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఆదారిలోనే ఒకప్పుడు గుడంబాకు అడ్డగా మారిన దూల్‌పేటలో విచ్చలవిడిగా గంజాయి దొరుగుతుందని నిఘా వర్గాల ద్వారా ప్రభుత్వానికి నివేధిక అందచేయడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఎక్సైజ్‌శాఖలో సుదీర్ఘకాలంగా అక్కడే నాటుకు పోయిన అధికారులను పెద్ద ఎత్తున్న బదిలీ చేశారు. ఎలాగైనా దూల్‌పేటలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా గంజాయిపై ఉక్కుపాదం మోపి, తెలంగాణ రాష్ట్రంలో గంజాయిన్ని తీసుకువచ్చిఅమ్మకాలు చేయాలంటే వణుకుపుట్టించే విధంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అటు ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, లాఅండ్ అర్డర్ పోలీసులను ఆదేశించారు. దీంతో తెలంగాణ రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుని ముందుగా ఆపరేషన్ దూల్‌పేట్ పేరిట ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరిండెంటెంట్ అధికారి అంజిరెడ్డిని నియమించారు. బాధ్యతలు స్వీకరించన అంజిరెడ్డి ఆద్వర్యంలో దూల్‌పేటఎక్సైజ్ పోలీసు బృందంతోపాటు స్థానిక మంగళ్‌హాట్ పోలీసు సహకరంతో దూల్‌పేట ప్రాంతంలో గంజాయి నిర్మూలనకై ప్రభుత్వం సహాకారంతో దూల్‌పేటలోని బలరాం గలీ, జాలిహన్‌మాన్, టక్కర్‌వాడి, జీన్సి ఛౌరాహి, అప్పర్‌దూల్‌పేట, మాగ్రా, మంగళ్‌హాట్, గంగాబౌలి, ఇమ్లీయాబాగ్ తదితర ప్రాంతాలల్లో ప్రతి నిత్యం ఎక్సైజ్ పోలీసులు బృందాలను రంగంలో దింపి క్షణంగా తనిఖీలు, సోదాలు నిర్వహిస్తున్నారు. గంజాయి వ్యాపారులు, సరఫరాదారులపై ప్రత్యేక నిఘా పెట్టి అనునిత్యం దూల్‌పేట ప్రాంతంలో జోరుగా సోదాలు, తనిఖీలు చేపడుతున్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సోదాలు, తనిఖీల్లో గ్రాము నుంచి వందల కొద్ది గంజాయి దొరుగుతుంది. అసలు గంజాయి మూలలను తెలుసుకుని గట్టిగా వ్యవహరిస్తేనే దూల్‌పేట్‌లో గంజాయిన్ని గుడంబా తరహాలోనిర్మూలించడానికి ఆస్కారం ఉంటుంది. లేనిపక్షంలో కేవలం తనిఖీలు, సోదాలల్లో దొరికిన గంజాయి అమ్మకందారులు, సరఫరాదారులపై కేసులు నమోదు చేయడం పరిపాటిగా మారుతుంది. గంజాయి మూలంగాస్కూల్‌స్థాయి నుంచి మొదలుకుని కళాశాలలో చదవుకునే విద్యార్థులు గంజాయికి బానిసలై తమ విలువైన జీవితాన్ని కొల్పోతున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై కేవలం విద్యాపైనే కాకుండా వారి నడవడికపైప్రత్యేక దృష్టి సారించాల్సిన భాద్యత ఉందని పలువురు ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారలు అంటున్నారు. గంజాయికినగరంలోని వివిధ ప్రాంతాలనుంచి యువకులు ద్విచక్రవాహనాలపై వస్తున్నట్లు తెలిసింది. ఎక్సైజ్, పోలీసులకుపట్టుబడిన వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఏది ఎమైనప్పటికి ఆపరేషన్ దూల్‌పేట పేరిటనిర్వహిస్తున్న తనిఖీలు, సోదాలు ఆగస్టు31లోపు దూల్‌పేటలో గంజాయి అమ్మకాలు చేయాలంటే వణుకు పుట్టిస్తామని ఎక్సైజ్, అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ అధికారి అంజిరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాకుండా, దూల్‌పేటలో గంజాయి లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.



దూల్ పేటలో తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరిండెంటెంట్ అధికారి అంజిరెడ్డి

## నాలాల్లో దోమల బ్రీడింగ్‌ను అరికట్టండి

### -జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** నగరంలో వరదనీటి కాలువలో నీరు నేరుగా పోయే విధంగా చర్యలు తీసుకోవాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి ఆదేశించారు. నాలాల్లో అక్కడక్కడ నీటినిలువతో దోమలు బ్రీడింగ్ అవకాశం ఉన్నందున వెంటనే అప్రాంతాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా పూడిక తీత పనులను చేపట్టాలని ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం జోనల్, అడిషనల్ కమిషనర్లతో కమిషనర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మార్ట్ వాటర్ డ్రైవ్, మూసినదిలో వరదనీరు నేరుగా వెళ్లకపోవడం మూలంగా స్టాగ్నేషన్ అయ్యి దోమల బ్రీడింగ్ ఎక్కువగా అవుతున్నాయని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సిఆర్ఎంపి ద్వారా చేపట్టిన బిటిరోడ్ల నిర్వాహణ త్వరలో అగ్రిమెంట్ పూర్తి కావస్తున్న నేపథ్యంలో ఇంకా మిగిలిన పనులను వెంటనే పూర్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. పుట్‌పాత్ సెంట్రల్ మీడియన్, కర్బ్‌లైన్, లైన్‌మార్కింగ్ పనులను అన్నిజోనల్‌ల్లో పూర్తి చేయాలని కమిషనర్లను ఆదేశించారు.

## నిమ్స్‌ను సందర్శించిన తమిళనాడు హెల్త్ సెక్రటరీ



**పంజగుట్ట, ఆగస్టు9 (ప్రభాతవార్త):** తమిళనాడు హెల్త్ సెక్రటరీ సుప్రియ సాహు శుక్రవారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిని సందర్శించి నిమ్స్ అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించారు. నిమ్స్‌లోని వివిధ విభాగాలను సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న సేవలను నిమ్స్ డైరక్టర్ బీరప్పను అడిగి కూలంకుషంగా తెలుసుకున్నారు. దీనిలో భాగంగా మెట్టు రంగారెడ్డి స్పెషల్ రూమ్స్, డయాలసిస్ విభాగంలోటెలీ డయాలసిస్ విధానం ద్వారా దూరప్రాంత గ్రామీణ కిడ్నీ రోగులకు నిమ్స్ డాక్టర్ల పర్యవేక్షణలో అందుతున్న సేవల గురించి డాక్టర్ గంగాధర్ వివరించారు. తరువాత వెల్‌నెస్ సెంటర్‌లో సివిల్ సర్వంట్స్‌కు అందిస్తున్న సేవల గురించి డైరక్టర్ బీరప్ప వివరించారు, అనంతరం డిఎస్‌ఎ ల్యాబ్‌ను సందర్శించి నిమ్స్‌లో అన్ని వర్గాల వారికి అందుతున్న సేవలగురించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుప్రియ సాహు మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిజాం ఆసుపత్రి అందిస్తున్న సేవలను కొనియాడారు, తమ రాష్ట్రంలో కూడా ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఆసుపత్రులలో ఇక్కడ అందిస్తున్న సేవలు అందించడానికి తమ ప్రభుత్వానికి ఒక నివేదికను అందజేయనున్నట్లు తెలిపారు. వీరితో పాటు ఆర్.వి.కర్ణన్ (డైరక్టర్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్), ఫ్రొ.రామ్మూర్తి, ఫ్రొ.స్వర్ణలత, సీనియర్ వైద్యులు పాల్గొని వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

## బట్టల దుకాణంలో షాట్‌సర్క్యూట్‌తో మంటలు

### -రూ.30లక్షల ఆస్తినష్టం

**అత్తాపూర్ ఆగస్టు9, ప్రభాతవార్త :** ఓ బట్టల షాపుల్లో అర్థరాత్రి మంటలు చేలరేగి పూర్తిగా దగ్ధమైన సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం....అత్తాపూర్ పరిధిలోని ఎంఎంపడిలో సయ్యద్ రహిమాన్ గార్మెంట్స్ దుకాణంలో అర్థరాత్రి విద్యుత్ షాట్‌సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటల అంటుకోని వ్యాపించడంతో గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారని వారు వెంటనే వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో దాదాపుగా 30 లక్షల రూపాయలు విలువైన బట్టలతో పాటు డబ్బులు కూడా పూర్తిగా దగ్ధం అయ్యాయని దుకాణం యాజమాని హుస్సేన్ ఖాన్ తెలిపారు. కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.





## ఆరంగేట్రంలోనే కూచిపూడిలో అందెవేసిన సంయు, ఖుషి



సంయు, ఖుషిల కూచిపూడి నృత్యప్రదర్శనల్లో దృశ్యం

**రవీంద్రభారతి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** దీపాంజలి స్కూల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ కూచిపూడి విద్యార్థినులైన కమతం సంయు, కమతం ఖుషి అక్కాచెల్లిళ్లు కళ్లు మిరుమిట్లు గొలిపే నాట్యవిన్యాసాలతో తమ ఆరంగేట్రంలోనే కూచిపూడి నృత్యకళాకారుల్లో అందెవేసిన చేయి అని నిరూపించుకొని అటు తల్లిదండ్రులకు ఇటు కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత. ప్రముఖ నాట్యగురువు దీపికారెడ్డికి పేరుప్రఖ్యాతులు తీసుకొచ్చారు. జాతీయ ప్రతిష్టాత్మక వేదిక రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శుక్రవారం రాత్రి సంయు, ఖుషిలు తమ కూచిపూడి ఆరంగేట్రంను థిల్లానాను ఆవాహన చేయడం ద్వారా నృత్యాన్ని ప్రారంభించి రాగమాలికరాగం, తిశ్రాగతితాళంలో ఆదిశంకరాచార్య విరచిత గణేష పంచరత్నం అంశాన్ని, తదుపరి కాళీకౌత్వమ్, కాళికాష్టకం అంశాల ప్రదర్శనతో ముందుకెళుతూ నృత్యదైవిక ప్రభువు మహాశివుని స్తుతిస్తూ గంగావతరణ వర్ణనతో శివశివ భవభవ శరణం, ఇత్తడిపళ్లెం అంచుపై నృత్యకారిణులు ప్రదర్శన ఆహుతులను మైమరపించింది. కృష్ణుడు గోపికలతో ఆటలాడే మధురానగరిలో, శంకరాభరణం రాగంలో అలరులు కురియగ అంశాన్ని ఎంతో మనోహరంగా నర్తించి అబ్బురపరిచి అందరి ప్రశంసలందుకున్నారు. గురువు దీపికారెడ్డి నట్టువాంగం, డి.ఎస్.వెంకటశాస్త్రి గాత్రం, కె.రాజగోపాలాచార్య మృదంగం, కె.సాయి కుమార్ వయోలిన్, విబిఎస్.మురళి వేణువులతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన మాధవీలత, డా. తనికెళ్ల భరణి తదితరులు కళాకారిణులు సంయు, ఖుషిల శుభాశీస్సులందజేసి, గురువు దీపికారెడ్డిని ఎంతగానో అభినందించారు.

## బాధితుడు నేరగాడయ్యాడు

### -మ్యాట్రిమోనీ పేరుతో వరుస మోసాలకు ఒడిగట్టాడు

### -పోలీసుల అదుపులో తోడుదొంగలు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** వివిధ మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో పెళ్ళి పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను రాచకొండ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం, భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతానికి చెందిన కోమలి సూర్యప్రకాశ్(33)ను గతంలో మ్యాట్రిమోనీ వెబ్‌సైట్‌లో నకిలీ పెళ్ళికూతురు మోసం చేసి డబ్బు దోపిడీ చేసి మాయమవ్వగా, అతడూ అదే పద్ధతిని అవలంభించి పెళ్ళి పేరుతో ఆన్‌లైన్ మోసాలకు ఒడిగట్టాడు. ఈ క్రమంలో 2022లో కాకినాడకు చెందిన శెట్టి సతీశ్(33)తో చేతులు కలిపి ఇంటర్నెట్ నుంచి సేఖరించిన అందమైన ఆడపిల్లల ఫొటోలను వేరు వేరు మ్యాట్రిమోనీ సైట్లలో పెట్టి, పెళ్ళి కోసం ప్రయత్నాలు చేసే మగవారిని టార్గెట్ చేశాడు. ఆ వెబ్‌సైట్ల ప్రొఫైళ్ళ ద్వారా వీరిని కాంటాక్ట్ అయిన అమాయకులతో తొలుత పరిచయాలు పెంచుకుని, వారి కుటుంబ వివరాలు, ఫొటోలు, బంధువుల ఫొటోలు వాట్సాప్‌లో పంచుకునే స్థాయికి సన్నిహితుడయ్యాడు. ఈ క్రమంలో ఆడపిల్ల వలే తమ గొంతు మార్పు కోసం స్మార్ట్‌ఫోన్లలో వివిధ యాప్‌లను ఉపయోగించి ప్రతిరోజూ బాధితులతో ఫోన్లో గంటల తరబడి మాట్లాడుతూ అనుబంధం బలపరుచుకున్నాడు. అనంతరం తన కుటుంబీకులకు ఆరోగ్యం బాగోలేదనీ, చదువుల కోసం ఫీజును అప్పుగా ఇవ్వమని, వ్యాపారంలో నష్టాలొచ్చాయనే పలు కారణాలు చెప్పి ఒక్కో సందర్భంలోనూ పలు దఫాల్లో డబ్బు గుంజాడు. ఈ క్రమంలో 5 కేసుల్లో రూ.33,68,216 నగదును దోచేశాడు. నిందితులిద్దరిపై వరుసగా ఫిర్యాదులు రావడంతో, డీసీపీ అరవింద్ బాబు ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసు బృందాలు, నకిలీ మ్యాట్రిమోనీ ఐడీలతో పాటు, కాల్ డేటా తదితర కీలకమైన సాంకేతిక ఆధారాలను సేఖరించి నిందితుల ఆచూకీ తెలుసుకుని అరెస్ట్ చేశారు. ఈ మేరకు నిందితులిద్దరిపై ఐపీసీ, ఐటీ చట్టాల్లో వివిధ సెక్షన్ల కింద పదికి పైగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సీజనల్ వ్యాధుల నివారణపై జిహెచ్‌ఎంసి ఫోకస్

-డెంగ్యూ, మలేరియా హాట్‌స్పాట్‌ల గుర్తింపు
-ఆయా కాలనీల్లో ప్రత్యేకంగా వైద్య శిబిరాలు
-ఫాగింగ్, యాంటీలార్వా ఆపరేషన్స్
-దోమల నివారణపై అవగాహన కార్యక్రమాలు



డెంగ్యూ హాట్‌స్పాట్‌లలో ఏర్పాటు చేసిన వైద్యశిభిరం

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివాకరణకు జిహెచ్‌ఎంసి ప్రత్యేక ఫోకస్ పెట్టింది. నగరంలో సీజనల్ వ్యాధుల నివారణకు అవగాహన కార్యక్రమాలతోపాటు పెద్దఎత్తున ఉచిత హెల్త్‌క్యాంపులను ఏర్పాటు చేస్తున్నారు. దోమకాటు వ్యాధికి గురైన వారికి ఉచితంగా చికిత్సలు చేయడంతోపాటు వాటి నియంత్రణకు ఫాగింగ్, అయిల్ బాల్స్‌వేస్తూ దోమలు ప్రభలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా 108 వార్డుల్లో 465 కాలనీల్లో జిల్లా వైద్యఆరోగ్య శాఖ , జిహెచ్‌ఎంసి సంయుక్తగా సర్వే చేయగా 345మందికి డెంగ్యూ, ఒకటి మలేరియా వ్యాధి సోకినట్లు గుర్తించిచారు. దీంతో ఆయా హాట్‌స్పాట్‌లలో ప్రత్యేక వైద్యశిభిరాలు ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు మొత్తం 175 ప్రాంతాల్లో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయగా 191 డెంగ్యూ హాట్‌స్పాట్‌లలో యాంటీ లార్వా ఆపరేషన్స్ చర్యలు తీసున్నారు. ముఖ్యంగా డెంగ్యూ హాట్‌స్పాట్‌లలో యాంటీ లార్వా ఆపరేషన్స, పైత్రన్ రసాయనాల స్ప్రే చేస్తున్నారు. డెంగ్యూ వ్యాధి గుర్తించి ఇంటి చుట్టూ సుమారు 50ఇళ్లవరకు దోమల నివారణ స్ప్రే చేస్తున్నారు. అలాగే 68,434 ఇళ్లలో సర్వే చేయగా 43వాటర్ స్టాగ్నేట్ ఏరియాలుగా గుర్తించారు. చెరువులు, మూసి రివర్‌ప్రాంతంలో 24చోట్ల యాంటీలార్వా ఆపరేషన్స్ చర్యలు చేపట్టారు.

**మందుస్తు అవగాహన ...**

సీజనల్ వ్యాధి నివారణకు ముఖ్యంగా చికెన్‌గున్యా, డెంగ్యూ వ్యాధిపై గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ,కాలేజీలల్లో గల విద్యార్థినీ విద్యార్థులతోపాటు బయోలజి టీచర్లకు దోమల నివారణ, వ్యాధి లక్షణాలు, చికిత్స విధానంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు నివసించే కాలనీ వాసులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు అవగాహన కల్పించేందుకు గుర్తించిన వాలంటీర్లను జిహెచ్‌ఎంసి హీరోస్‌గా గుర్తించి వారి ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న 4846 కాలనీలల్లో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సహకారంతో ఒకొక్క కాలనీల్లో ముగ్గురు, నలుగురు చొప్పున ఏఎల్‌వోలను బాధ్యులను చేస్తూ ఫాగింగ్ యాంటీలార్వా ఆపరేషన్స్‌చేస్తున్నారు. ఈసందర్బంగా కరపత్రాలు ,స్టిక్కర్లను స్వచ్ఛధ నం -పచ్ఛధనం కార్యక్రమంలో భాగంగా ఏర్పా టు చేసిన సమావేశంలో పంపిణీ చేశారు.

## పచ్చదనం-స్వచ్ఛదనం నిరంతర ప్రక్రియ

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- పచ్చదనంతో కాలుష్య నియంత్రణ
- ఇప్పటి వరకు 5.5 లక్షల మొక్కలు పంపిణీ

**మెహిదీపట్నం, ఆగస్టు 09, ప్రభాతవార్త :** నగరాన్ని స్వచ్ఛ, పచ్చ నగరంగా మార్చాలన్న ధ్యేయంతో ప్రభుత్వం ముందుకు వెల్తుందని, అందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం, పచ్ఛధనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాసబ్ట్యాంక్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమీషనర్ అమ్రపాలి కాట, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుసేన్‌లు పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటి నీరుపోశారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. కాలుష్య రహిత సమాజానికి పాటుపడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. స్వచ్ఛదనం, పచ్ఛదనం కార్యక్రమంలో ఈ ఐదు రోజుల పాటు అన్ని వర్గాల ప్రజలకు పరిశుభ్రత, పచ్ఛదనంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించామని తెలిపారు. నగరంలోని అన్ని కాలనీలలో, గార్బేజ్ పాయింట్‌లలో చెత్తను సీ మరియు డి వేస్ట్‌ను తొలగించడం జరిగిందన్నారు. ముఖ్యంగా నగరంలో ఈ సంవత్సరం 50 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 13 లక్షల మొక్కలు నాటడం పూర్తైందన్నారు. స్వచ్ఛదనం, పచ్ఛదనం నిరంతరంగా కొనసాగుతుందని, అదే విధంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, అప్పుడే భవిష్యత్‌తరాలకు స్వచ్ఛ గాలిని అందించగలుగుతామన్నారు. డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు కాలుష్య రహిత సమాజానికి పాటుపడాలని కోరారు. ఆరోగ్యకర జీవనానికి పరిసాల పరిశుభ్రత పాటిస్తూ మొక్కలను నాటాలన్నారు. గ్రేటర్‌లో ఫారెస్ట్ విస్తీర్ణం పెరిగిందన్నారు. నగరంలో ప్రజలు ఆహ్లాదకరంగా పచ్ఛదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు తమవంతు సహకారం అవసరమన్నారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ అమ్రపాలి మాట్లాడుతూ.. నగరాన్ని పరిశుభ్ర స్వచ్ఛ నగరంగా అభివృద్ధి చేసుకోవడం అందరి సామాజిక బాధ్యతన్నారు. నగర వ్యాప్తంగా విరివిగా మొక్కలను నాటాలని కోరారు. చెట్లను రక్షిస్తే, అవి మనల్ని రక్షిస్తాయన్నారు. పరిశుభ్రతతోనే దోమలను నివారించవచ్చని, దోమలతో వ్యాప్తి చెందే వ్యాదులను నియంత్రించగలుగుతామని తెలిపారు. హైదరాబాద్ నగరం పూర్తి పరిశుభ్రత పచ్ఛదనం సంతరించుకునేలా అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రేటర్‌లో 38 ప్రాంతాలలో ప్రజా ప్రతినిధుల సహకారంతో మొక్కలు నాటినట్లు, ప్రజలకు అవసరమైన మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 5.5 లక్షల మొక్కలను ఇంటింటికి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వనమహోత్సవం సందర్భంగా 38 ప్రాంతాలలో 15 వేల మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. అంతకు ముందు కళాశాల అవరణలో మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్, నాంపల్లి ఎమ్మెల్యే మొక్కలను నాటి నీరుపోశారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, యూబీడీ అడిషనల్ కమిషనర్ సునంద, యుబిడీ మేనేజర్ శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్లు, అధికారులు, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.



మాసబ్ట్యాంక్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్ కళాశాలలో మొక్కలను నాటుతున్న మేయర్ గద్వాల్ మిజయలక్ష్మి.

## ఫీజు రియంబర్స్‌మెంట్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలి

**-బిసి విద్యార్థి సంఘం తెలంగాణ అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్**



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న వేముల రామకృష్ణ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 9,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేయాలని బిసి విద్యార్థిసంఘం తెలంగాణ అధ్యక్షులు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఢీల్లీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్న ఫీజుల రియంబర్స్‌మెంట్ పథకం ద్వారా ఎంతోమంది పేద వర్గాలు ఉన్నతమైన విద్యను అభ్యసిస్తున్నారని దీన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తే దేశంలోని బిసి విద్యార్థులకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ప్రతిరాష్ట్రంలో 10నవోదయ, కేంద్రీయ విద్యాలయం, 23మెడికల్ కాలేజీలు ఇవ్వాలని అలాగే దేశంలోని ప్రతి యూనివర్సిటీలకి వందకోట్లు నిధులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వివిధ యూనివర్సిటీల విద్యార్థులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ముగిసిన స్వచ్ఛదనం-పచ్చదనం



**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడకముందు తెలంగాణలో పచ్చదనం 23శాతమే ఉండేదనీ, ప్రత్యేక తెలంగాణ వచ్చాక నిర్వహించిన హరితహారం కార్యక్రమంతో రాష్ట్రంలో పచ్చదనం పెరిగిందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వేంకటేశ్ అన్నారు. అంబర్‌పేటలోని ఎంసీహెచ్ గ్రౌండ్స్‌లో జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి కార్పొరేటర్ ఇ.విజయ్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం పచ్చగా ఉండేందుకు హరితహారం వంటి మరిన్ని కార్యక్రమాలు జరపడం వల్లే ఇది సాధ్యమైందని, ఇదే విధంగా కొనసాగితే మరింత అందంగా మన రాష్ట్రం మారుతుందన్నారు. అనంతరం కార్పొరేటర్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఏంట్రమాలజీ డిపార్ట్‌మెంట్ అధికారిణి అంబిక, ఎంఎంహెచ్‌ఓ హేమలత, యుసీడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రజిత, డీఎంసీ మారుతీ దివాకర్, బీఆర్ఎస్ పార్టీ డివిజనల్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ కార్యకర్తలు, ఇతర నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రోడ్డును వేయవద్దంటూ పనులను అడ్డుకున్న నాచారం కార్తికేయనగర్ వాసులు



రోడ్డును అసంపూర్ణంగా వేయవద్దంటూ పనులను అడ్డుకుంటున్న కార్తికేయనగర్ కాలనీ వాసులు

**నాచారం, ఆగస్టు 9 ప్రభాతవార్త:** కాప్రా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారుల ఆనాలోచిత పనుల కారణంగా నాచారం కార్తికేయనగర్‌లో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను స్థానికులు శుక్రవారం అడ్డుకున్నారు. అసంపూర్తిగా వేస్తున్న రోడ్డును ఇక్కడ వేయవద్దని అధికారులపై మండిపడ్డారు. కార్తికేయనగర్ రోడ్డు నెం. 9,10లోసీసీ రోడ్డును వేసేందుకు మంచిగా ఉన్న బీటీ రోడ్డును తవ్వారు. కాని సీసీ రోడ్డును సగం వరకు మాత్రమే వేస్తామని అధికారులు, కాంట్రాక్టర్ చెప్పడంతో వారి పనితీరుపట్ల కాలనీ వాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. రోడ్డును వేస్తే పూర్తిగా వేయాలని సగం .... సగం రోడ్డును ఎలా వేస్తారని సిబ్బందిని ప్రశ్నించారు. సీసీ రోడ్డు లేక వర్షం వచ్చిన ప్రతి సారి నీరు నిలబడటంతో తాము తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నామని అధికారులకు చెప్పారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి రోడ్డును పూర్తిగా వేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు. రోడ్డును అసంపూర్ణంగా వేస్తే మరోసారి అడ్డుకుంటామని స్థానికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కెవిన్ ఎడ్వర్డ్స్, చక్రపాణి, కోటేశ్వర్ రావు, లక్ష్మణ్, శ్రీనివాస్, ప్రసన్న పాల్గొన్నారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ప్రత్యేక పూజలు

**బేగంబజార్,ఆగస్టు9 ప్రభాతవార్త:** నాగుల పంచమిన్ని పురస్కరించుకుని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా నాగదేవత ఆలయంలో తెలంగాణ కాంగ్రెస్ లింగ్విస్టిక్ మైనార్టీ సెల్ యూత్ చైర్మన్ మురళీమోహన్‌అశోక్‌సింగ్ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఈకార్యక్రమంలో పి.నర్సింహ్మారావు,ఆర్ సాయి ప్రణీత్,రాజ్‌కుమార్, రంజనీ,విద్యావతి,ఆర్.ప్రవీణ్,సాయిలక్ష్మి,మౌనిక,ప్రకాష్,రాజేందర్, జైస్వాల్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గోషామహల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలల్లో నాగదేవత ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**అఫ్జల్‌గంజ్,ఆగస్టు9ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్,వైస్‌చైర్మన్‌త్రిపాఠి వర్మ, సంజయ్‌కుమార్ కిషన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు రాజ్‌భౌహన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత బడుగు,బలహీనవర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు చెప్పారు.పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్‌తెలంగాణ ప్రజలతోపాటు రైతులను మోసం చేసినట్లు ఆరోపించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సిఎం రేవంత్‌రెడ్డి రైతులకు రెండుల క్షల రూ పాయల రుణమాఫీ చేసినట్లు తెలిపారు .ఎన్నికల స మయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు.



మారేడ్‌పల్లి న్యూ క్లబ్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



పుట్టలో పాలు పోస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి



నాగదేవత గుడిలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్



పూజలు నిర్వహిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

# ఘనంగా నాగులపంచమి

**వెస్ట్ మారేడ్‌పల్లిలో...**

**కంటోన్మెంట్,ఆగస్టు 9 ప్రభాతవార్త:** నాగుల పంచమిని పురస్కరించుకొని శుక్రవారం సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని న్యూ క్లబ్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఉన్న పుట్టకు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూ క్లబ్ అధ్యక్షులు నోముల ప్రకాశ్, మధుసూదన్, మేనేజర్ శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు. అదే విధంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతాల్లోని పలు దేవాలయాల్లో నాగుల పంచమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నిజాంపేట్ పరిధిలో..**

**నిజాంపేట్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** నాగుల పంచమి సందర్భంగా మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి శుక్రవారం 10వ డివిజన్ పరిధిలోని శ్రీ ఎల్లమ్మ నాగదేవత ఆలయంలో అమ్మవారికి, సుబ్రహ్మణ్యస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మేయర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బైండ్ల నగేష్, దుర్గయ్య, ఆలయ ధర్మకర్త మేకల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

**జైభవానినగర్‌లో..**

**అఫ్జల్‌గంజ్,ఆగస్టు9ప్రభాతవార్త:** నాగుల పంచమిన్ని పురస్కరించుకుని శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాలల్లో ఉన్న నాగదేవత దేవాలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేయడం కనిపించింది. ఈ పురానాపూల్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ జైభవానినగర్‌లోని నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో మాదిగహక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండుసురేందర్‌మాదిగ,బస్తీ కమిటి నిర్వాహకులు సత్యనారాయణ,భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

**గాంధీనగర్ డివిజన్‌లో...**

**చిక్కడపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లో నాగులపంచమి సందర్భంగా చిక్కడపల్లి పీపుల్స్‌పార్కులో నాగదేవత ఆలయంలో స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రోజు ప్రత్యేకించి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజించే నాగదేవత అందరికి సుఖసంతోషాలు, అష్టఐశ్వైర్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, సీనియర్ బిజెపి నేతలు శ్రీకాంత్, సురేశ్, ఆనంద్‌రావు, మనీష్, పీపుల్స్‌పార్కు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగరాజు, జితేందర్, శివ కుమార్,ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

**-కులగణన చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి**

**-బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్**



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నరేందర్‌గౌడ్, ప్రొఫెసర్ తిరుమలి, తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 9,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికలకు ముందు కామారెడ్డిలో చేసిన బిసి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేశాకే స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని బిసిసంక్షేమసంఘం రాష్ట్ర మేకపోతుల నరేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో " కామారెడ్డి డిక్లరేషన్ -స్థానిక సంస్థల ఎన్నికలు -42శాతం రిజర్వేషన్లు "అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ప్రొఫెసర్ తిరుమలి, బిసి జనసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, పాలడుగు శ్రీనివాస్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ దేశంలో కులగణన బిసి రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో బిసితో కొట్లాడుతుంటే ఆయన స్ఫూర్తితో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో మాత్రం బిసి రిజర్వేషన్ల విషయంలో స్పష్టత లేకపోవడం శోచనీయమన్నారు. ఈసందర్భంగా మేధావులతో కలిసి పలు తీర్మాణాలు చేశారు. సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల అమలు, స్థానిక రిజర్వేషన్ల ఉపవర్గీకరణ, ప్రభుత్వ సివిల్ కాంట్రాక్టు, మెయింటనెన్స్ కాంట్రాక్టుల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు , మహాత్మా జ్యోతిభాపూలే బిసి సబ్‌ప్లాన్‌కింద బిసియువతకు 10లక్షల అర్థిక సాయం, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌ల మంజూరు, ఎంసెట్‌లో క్వాలిఫై అయిన ప్రతిబిసివిద్యార్థికి పూర్తి ఫీజులు చెల్లించాలని తీర్మాణం చేశారు. ఈకార్యక్రమంలో ఓయూ జాక్ కన్వీనర్ పాలగుడు శ్రీనివాస్, బిసి ఉద్యమ వేదిక అధ్యక్షులు సాంబశివగౌడ్, కట్టెకొల శ్రీహరి ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, వాసుకె యాదవ్, బొంగు ప్రసాద్, మహేష్‌గౌడ్, బెల్లం మాధవి, మట్టాజయంతిగౌడ్, నగరి ప్రవీణ్‌కుమార్, బెక్కం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిని ఆదర్శ మున్సిపల్‌గా మారుస్తా

**- నూతన కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి**

**నార్సింగి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** నార్సింగిని రంగారెడ్డి జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా మారుస్తానని నూతన కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గత ఆరు నెలల క్రితం కొడంగల్ నుంచి నార్సింగికి బదిలీపై వచ్చిన ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సీనియర్ కమీషనర్ అయిన కృష్ణ మోహన్‌రెడ్డి నియమితులయ్యారు. గతనాలుగేళ్ల క్రితం నార్సింగిలో కృష్ణమోహన్‌రెడ్డి కమీషనర్‌గా పని చేశారు. శుక్రవారం కృష్ణ మోహన్‌రెడ్డి కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ నిబంధనలను పకడ్బంధీగా అమలు చేస్తామన్నారు. అందుబాటులో ఉన్న సిబ్బందిని ఉపయోగించుకొని పరిశుభ్రత, స్వచ్ఛదనం, మొక్కల పెంపకం, ప్రభుత్వం ఆదేశించే అన్ని కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా పని చేస్తానని వివరించారు. మున్సిపల్ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది అందరి సహకారం తీసుకుంటామన్నారు. కష్టపడి పని చేసే ప్రతీ కార్మికుడు, ఉద్యోగిని గుర్తిస్తామని, అభినందించి, ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. ప్రజలంతా తమ పన్నులు సకాలంలో చెల్లించి నార్సింగి మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలనివాలని నూతన కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా మేనేజర్ యోగేష్,తదితర సిబ్బంది కమీషనర్‌కు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## కాలుష్య నివారణలో భాగస్వాములవ్వండి

**- నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్**



నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో జరిగిన వన మహోత్సవంలో మొక్కలు నాటుతున్న చైర్ పర్సన్ నాగపూర్ణ, కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డిలు.

**నార్సింగి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ప్రజలందరూ మొక్కలు నాటండి... కాలుష్య నివారణలో భాగస్వామువ్వండి అని నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 3,10.వ,వార్డులలో కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ గోపాల విజయ్ బాబులతో కలిసి నాగపూర్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన మహోత్సవం చాలా అధ్బుతమైన కార్యక్రమం అన్నారు. అడువల శాతంను పెంచేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పతకంను అమలు చేస్తుందన్నారు. అందరం స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని మన ఇళ్ల ముందు తల్లి దండ్రులు, బిడ్డల పేర్లపై మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లంకల పద్మ, మేనేజర్ యోగేష్, మాజీ వార్డు సభ్యులు దొబ్బ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**గురుకుల పాఠశాలలో:** నార్సింగిలోని గురుకుల పాఠశాలలో జరిగిన వన మహోత్సవంలో కౌన్సిలర్ పత్తి ప్రవీణ్, ప్రిన్సిపాల్ జయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఆవరణ అంతా మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. చదువొక్కటే ఉన్న స్థానం నుంచి మనలను ఉన్నత స్థానాలకు చేరుస్తుందని తెలిపారు.

## రూ.30లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్

**చిక్కడపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** రామ్‌నగర్ డివిజన్‌లో మంచినీరు, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని అరోరా కళాశాల వీధిలో రూ.30లక్షలతో నిర్మించతలపెట్టిన రైన్ వాటర్ పైప్‌లైన్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ రవి చారితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్ర మంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజయసింహా, మీడి యా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, జిహెచ్ఎంసి డిఇ గీత, ఏఈ మురళీ, శివ, బిఆర్ఎస్ నేతలు కూరగాయల శ్రీను, ప్రవీణ్, సత్య నారాయణ, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేటలో ఫుట్ పాత్‌ల ఆక్రమణ పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు

**తార్నాక, ఆగస్టు 9 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా లాలాపేట్‌లో కొందరు వ్యాపారస్తులు తమకు ఇష్టం వచ్చినట్లు ఫుట్ పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తూ పాదా చారులకు తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. లాలాపేట్ కమాన్ నుంచి లోపలికి వెళ్లే రోడ్డులో పలు బట్టల దుకాణాలు వెలిశాయి. గత కొంత కాలంగా వ్యాపారస్థులు తమ వ్యాపారాలను ఫుట్‌పాత్, రోడ్డుపై బట్టలను ఉంచి వ్యాపారాలు చేస్తున్నారు. స్థానికులు ఆయా దుకాణ దారులను ఏమిటి ఫుట్ పాత్‌పై వ్యాపారాలని అడిగితే వారిపైనే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు వరుసగా రోడ్డుపైనే తమ వ్యాపారాలను చేస్తూ పాదా చారులకు తీవ్ర ఇబ్బందులకు గురరి చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవడం లేదని బస్తీ వాసులు పేర్కొంటున్నారు.

**మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాలి**

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 9, ప్రభాతవార్త :** ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణాన్ని రక్షించుకోవాలని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదివ్యవిజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్‌లోని జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులతో పాటు కలిసి మొక్కలు నాటారు. అదేవిధంగా కృష్ణకాంత్‌పార్కులో వాకర్స్‌తో కలిసి మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో డిసి సేవా ఇస్లావత్ ఈఈ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో సినీ నటుడు సుమన్ ప్రత్యేక పూజలు

**పంజగుట్ట, ఆగస్టు 9 (ప్రభాతవార్త):** శుక్రవారం సినీ నటుడు సుమన్ నిమ్స్ ఆసుపత్రిలో గల నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత వారం నిమ్స్‌లో చేతికి సర్జరీ విజయవంతంగా చేయించుకుని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు. ఆ సమయంలో నిమ్స్ సిబ్బంది కోరిక మేరకు శుక్రవారం నల్లపోచమ్మ దేవాలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. తన ఆరోగ్యం బాగా కుదుట పడేందుకు సహకరించిన నిమ్స్ సిబ్బందికి ఈ సందర్భంగా సుమన్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నిమ్స్ సిబ్బందిసత్యగౌడ్, పద్మ పాల్గొన్నారు.

## కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం

**సైఫాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్పొరేట్లు, పెట్టుబడిదారులు, బడా వ్యాపారస్తుల ప్రయోజనం కోసం, దేశ స్వాతంత్ర్యాన్ని, కార్మికుల, రైతుల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఈ నెల 9వ తేదీ నుంచి 14వ తేదీవరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో భాగంగా నేడు నారాయణగూడలో 10 కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ల,ఆదానీ,అంబానీ ఆస్తులను పెంచేవిధంగా పెట్టి ప్రజా కార్మిక వ్యతిరేక బడ్జెట్‌ను పునర్ సమీక్షించి ప్రజల బడ్జెట్‌గా ప్రవేశపెట్టాలని అన్ని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి.

## సిబిఎన్ కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

**-ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**నేరేడ్‌మెట్,ఆగస్టు9ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని నేరేడ్‌మెట్ డివిజన్ సి.బి.ఎన్ కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సి.బి.ఎన్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. 2005 సంలో 480 ఇళ్ళు మంజూరు అయినప్పటికి కేవలం 270 ఇళ్ళను మాత్రమే అధికారులు లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు. కాని ఇప్పటి వరకు మాంజూరు అయిన ఇళ్ళకు విద్యుత్ మీటర్లు ఇవ్వలేదని వారు ఆవేదన చెందారు. వెంటనే విద్యు త్ మీటర్లను అందించాలని ఆదేశాలు ఇచ్చారు. కౌకూర్ భరత్‌నగర్‌లోని వాంటే పథకం కింద నిర్మించిన ఇళ్ళకు కూడా మంచినీటి కనెక్షన్లు ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జీఎం అశోక్, ఎడిఇ ముత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీ ణ్, అల్వాల్ ఎమ్మార్వో రాములు, డిప్యూటీ ఎమ్మార్వో అనంత లక్ష్మి, నాయకులు రావుల అంజయ్య, బద్దం పరుశరామ్‌రెడ్డి, డోలి రమేష్, ఉపేందర్ రెడ్డి, డిల్లీ పరమేష్, వెంకటేష్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, ప్రశాం త్, సాయిగౌడ్, సందీప్ రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

## ఆదివాసీలపై ప్రభుత్వాలు నిర్భంధాన్ని కొనసాగించడం విచారణకం

**-సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి**

**చిక్కడపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ఆదివాసీలపై రాజుల కాలం నుంచి నేటి ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కూడా నిర్భంధాన్ని కొనసాగించడం విచారకరమని సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గుప్తుల కాలం నుంచి వారిని యుద్ధంలో వాడుకున్నారని, ఆదివాసీలు అత్యున్నతమైన నైతిక విలువలకు కట్టుబడి ఉంటారని, ఎవరికి చివరకు జంతువులకు కూడా హాని తలపెట్టరని, అడవులను కాపాడుతున్నారన్నారు. నేడు ఈ వర్గాలను కాపాడుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని, ఒకవైపు వారిపైన మారణహోమం కొనసాగుతోందని, స్థావరాల విధ్వంస జరుగుతోందని, రాజ్యాంకంటే ముందు నుంచి అడవి వారికి చెందినది, వారిని కాపాడడమే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఆదివాసీల పోరాట చరిత్ర ఈనాటిది కాదని, వందల సంవత్సరాల నుంచి కొనసాగు తోందని, వారి అనుభవం ముందు భారతప్రభుత్వ దాడులు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మనోరంజన్ మొహంతి, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ ,పొఫెసర్ నరసింహారెడ్డి, హిమాన్షుకుమార్ పాల్గొన్నారు.

## లంబాడీలకు మంత్రి పదవి కేటాయించాలి

**-ఎఐబిఎస్ఎస్ జాతీయ అధ్యక్షుడు సభావత్ రాజునాయక్**

**సైఫాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** లంబాడీలకు మంత్రి పదవి కేటాయించాలని ఆల్ ఇండియా బంజారా ఏవా సంఘ్(ఎఐబిఎస్ఎస్) జాతీయ అధ్యక్షుడు సభావత్ రాజునాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ప్రపంచ ఆదివాఇ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం లకిడికాపూల్‌లోని బంజారా సేవా సంఘ్ కార్యాలయంలో ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ ప్రధాన కార్యదర్శి రవీంద్రనాయక్, గిరిజన విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ, 45 లక్షల జనాభా వున్న గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి కేటాయించలేదని, 9 లక్షలు వున్న ఆదివాసీలకు మంత్రి పదవి ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా లంబాడీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో ఎఐబిఎస్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు అమర్‌సింగ్, సురే ష్‌నాయక్, అశోక్‌రాథోడ్, వినయ్, లక్‌పతి నాయక్ పాల్గొన్నారు.

## ఓల్వో బస్సు నగలచోరీ కేసులో నిందితుల అరెస్ట్

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఓల్వో బస్సులో నగల వ్యాపారి వద్ద బంగారు ఆభరణాలు దొంగిలించిన నిందితులను చోటుప్పల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని మధ్యప్రదేశ్‌కు చెం దిన సోనీ ఠాకూర్(22), ఆలీఖాన్, అస్లమ్‌లుగా గుర్తించారు. నిందితుల నుంచి రూ.కోటికి పైగా విలువగల 1832 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. హైవే మీద హోటళ్ళు, దాబాల వద్ద ఆగే బస్సులను, ముఖ్యంగా ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులను టార్గెట్ చేసే దొంగల ముఠాగా వీరిపై గతంలో కేసులు నమోదయినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కమీషనరేట్ కార్యాలయంలో విలేఖరుల సమావే శం నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గత నెల 26న ఏడీ జ్యూవెలర్స్ సేల్స్ మేనేజర్ కఠారి కునాల్(35), ఆ సంస్థ ఉద్యోగి పురోహిత్ భరత్‌కుమార్‌కు ముంబై నుంచి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తమ బ్రాంచ్‌కి తరలించడానికి పెద్ద ఎత్తున బంగారు ఆభరణాలను ఇవ్వగా, ఈ సమాచారం ముందస్తుగా అందడంతో నిందితులు చోరీ చేయడానికి పథకం వేశారు. భరత్‌కుమార్ తన విధుల్లో భాగంగా ఆభరణాల బాక్సుతో ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తుండగా, 27వ తేదీన చోటుప్పల్ ప్రాంతంలోని హైవే మీద ఒక దాబా వద్ద ఫలహారం కోసం బస్సు ఆగింది. అప్పటికే నకిలీ నెంబర్ ప్లేట్లతో కూడిన మరో వాహనంలో బస్సును వెంబడిస్తున్న నిందితులు, దాబా వద్ద భరత్‌కుమార్ టీ తాగడానికి దిగినప్పుడు అదును చూసుకుని బస్సులోకి చొరబడి నగలను తస్కరించారు. అతడు తిరిగొచ్చి చూడగా, బ్యాగ్‌లోని నగల బాక్సు మాయమవ్వడంతో, అతడు తక్షణమే పోలీసులకు సమాచారమందించాడు. దాంతో దొంగల ఆచూకీ కనిపెట్టేందుకు రాచకొండ కమీషనర్ జి.సుధీర్ బాబు ఆధ్వర్యంలో పోలీసు బృందాలు రంగంలోకి దిగి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పక్కా సమాచారంతో చోటుప్పల్ ప్రాంతంలోని ఆధ్యా హోటల్‌లో ఉన్న నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.1,26,88,432 విలువ గల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

## పివి ఎక్స్‌ప్రెస్‌పై రోడ్డు ప్రమాదం

**-ఇద్దరికి గాయాలు ...తృటిలో తప్పిన ప్రమాదం**

**అత్తాపూర్ ఆగస్టు9,ప్రభాతవార్త :** పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వేపై రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు వివరాల ప్రకారం....అరంఘర్ నుండి మోహిదిపట్నం వెళ్లే పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వేపై పిల్లర్ నెంబర్ 294 ఫిష్ బిల్డింగ్ వద్ద ముందు వెళ్తున్న కారును వెనుక నుంచి వచ్చిన టాక్సీ కారు బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రెండు కార్లు నుజ్జు నుజ్జు అయి.ఇద్దరికి త్రీవ గాయాలు అయ్యాయని వారిని వెంబడే ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.తృటిలో ప్లై ఓవర్ పై నుంచి కింద పడే ప్రమాదం నుండి బాధితులు బయటపడ్డారని అన్నారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కూకట్‌పల్లిలో ఏఆర్ కానిస్టేబుల్‌పై కేసు నమోదు..

**మూసాపేట్, ఆగస్ట్ 9, ప్రభాతవార్త :** నిన్న రాత్రి వివేకానందనగర్‌లోని బంధువుల ఇంటికి దినవారం కార్యక్రమంకు వచ్చిన కానిస్టేబుల్ బాలానగర్ షీ టీమ్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్న నిందితుడు నర్సింగ్ రావు (35) అదే ఇంట్లో అద్దెకు ఉంటున్న యువతిపై అనుచిత ప్రవర్తించడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాగిన మైకంలో యువతిని పలు చోట్ల శరీరాన్ని తాకి చేయి చేసుకున్నట్లు ఆరోపిస్తూ బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తాళం వేసిన ఇంటికి కన్నం

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రియలెస్టేట్ వ్యాపారి ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు పగలగొట్టిన దోపిడీ దొంగలు భారీ ఎత్తున బంగారం, డబ్బు దోచుకుపోయిన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. రాజేంద్రనగర్ పోలీసుల కథనం ప్రకారం...రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడా ప్రాంతానికి చెందిన రాజేశ్ అనే రియలెస్టేట్ వ్యాపారి గత ఆదివారం ఊరికి వెళ్ళి శుక్రవారం తిరిగి రాగా, అతడి ఇంటి తలుపులు పగలగొట్టి ఉన్నాయి. లోపలకెళ్ళి చూడగా, విలువైన డాక్యుమెంట్లతో పాటు 40 తులాల బంగారం, రూ.4లక్షల నగదు కూడా చోరీకి గురయ్యాయి. దాంతో బాధితుడు వెంటనే రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, క్లూస్ టీమ్‌తో పాటు పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. ఫింగర్ ప్రింట్లతో పాటు సంఘటన జరిగిన చోట వివిధ ఆధారాలనూ, సీసీ కెమెరాల ఫుటేజ్ మొత్తాన్ని సేఖరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు బాధితుడికి ఎవరెవరిపైన అనుమానాలున్నాయనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

## అమీర్‌పేట ఎక్స్‌పోర్ట్ కంపెనీపై సైబర్ దాడి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** అమీర్‌పేటలోని ఓ ఎక్స్‌పోర్ట్ కంపెనీ సైబర్ ఎటాక్‌కు గురైంది. దుబాయ్‌లో ఉన్న సంస్థ నుంచి స్థానిక అమీర్‌పేటలో ఉన్న కంపెనీకి వ్యాపార లావాదేవీల నిమిత్తం రూ.10కోట్లు రావలసి ఉండగా, సదరు సంస్థ నుంచి దుబాయ్ కంపెనీకి ఈమెయిల్ వెళ్ళింది. తమ సంస్థకు చెల్లించాల్సిన మొత్తాన్నీ చెల్లించవలసినదిగా దుబాయ్ సంస్థను మెయిల్‌లో కోరింది. అయితే అందులో ఎప్పుడూ పేర్కొనే అమీర్‌పేట సంస్థకు చెందిన బ్యాంక్ ఖాతాకు బదులు, సిడ్నీలో ఉన్న ఆస్ట్రేలియా నేషనల్ బ్యాంక్‌కు నిధులు బదిలీ చేయమని ఉండడంతో దుబాయ్ సంస్థ అధికారులకు అనుమానం వచ్చింది. తక్షణమే వారు అమీర్ పేట కంపెనీ అధికారులకు ఫోన్ చేయగా, సైబర్ నేరగాళ్ళ గుట్టు బయటపడింది. వెంటనే అప్రమత్తమై లావాదేవీలు జరక్కుండా ఆపడంతో నష్టం రాకుండా తప్పింది. ఈ నేప థ్యంలో అమీర్‌పేట సంస్థ యాజమాన్యం నగర సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి ఫిర్యాదు చేయగా, ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.





పేరు : రిషీ

తల్లిదండ్రులు : శంకర్, సుహాసిని

ప్రాంతం : సికింద్రాబాద్



**IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE AT L.B.NAGAR**

**O.S.No. 545 of 2022**

Between :

P.Amrutha ...PLAINTIFF

**AND**

B.Chandra Reddy & others. ..DEFENDANTS

To,

**7)** Dareddy Prabhakar Reddy S/o. Ramchandra Reddy, Aged 44 years, Occ: Business,R/o.H.No.23/952,Shop No.1, Wahabpet, Nellore.

Sir,

Whereas the plaintiff filed the above case for partition and separate possession in respect of schedule property ie.,agriculture land admeasuring Ac.39-23gts., in Sy.No. 233, 234, 235, 236, 240, 241, 242, 243, 244 situated at KethireddypallyVillage, Moinabad Mandal, Ranga Reddy District. The above case posted to21-08-2024 for your appearance in the court at 10-30 A.M. If you fail to attend the court on that day the matter will be heard and decided in your absence.

**(BY ORDER OF THE COURT)**

**B.Vijayasimha Reddy**

**Advocates**

Plot o.175, Mithila Nagar, RCI road, Jillelaguda, Hyd-97


నాగులకు పూజలు చేస్తున్న మహిళలు

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

**షాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** షాబాద్ మండలంలోని తాళ్లపల్లి, షాబాద్, నాగరగూడ, సర్దార్‌నగర్, హైతాబాద్, బొబ్బిలిగామ, లింగారెడ్డిగూడ తదితర గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా మహిళలు జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని మహిళలు భక్తిశ్రద్ధలతో నాగుల పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో నిండిపోయింది. మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

**ఆమనగల్లులో..**


నాగదేవతకు పూజలు చేస్తున్న దృశ్యం

**ఆమనగల్లు, ఆగస్టు09, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంతోపాటు అన్ని గ్రామాల్లో భక్తులు శుక్రవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పుట్టలకు పాలు పోసి నాగదేవతకు మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని ప్రధాన ఆలయాలు భక్తులతో రద్దీగా దర్శనం ఇచ్చాయి. మండల పరిధిలోని అయ్యసాగరం అటవీ క్షేత్రంలోని శివాలయం, వీరభద్రస్వామి దేవాలయం, కూరగాయాల మార్కెట్‌లోని హనుమాన్‌దేవాలయం, అయ్యప్పకొండశివాలయం, మార్కేండేయ దేవాలయం, వేంకటగిరి దేవాలయం, కాటమయ్య దేవాలయం సమీపంలోని మైదాన ప్రాంతంలోని పుట్టల వద్ద మహిళా భక్తులు పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

**చౌడపూర్‌లో నాగదేవతలకు విశిష్ట పూజలు**


పుట్టలో పాలు పోస్తున్న మహిళలు

**చౌడపూర్ ఆగస్టు9,ప్రభాతవార్త :** నాగుల చవితి పర్వదినం సందర్భంగా చౌడపూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున నాగదేవతలకు అభిషేకాలు ,విశిష్ట పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నాగ దేవతలను పూజిస్తూ పాముల పుట్ట దగ్గర పాలు పోశారు. చౌడపూర్ ,మందిపాల్, మరికల్,కొత్తపల్లి, చాకలపల్లి, లింగంపల్లి,పలు గ్రామాలలో నాగదేవతలకు పూజలు చేశారు.

## టిజిఎస్ఆర్‌టిసి మొబైల్ లాజిస్టిక్ కౌంటర్ ప్రారంభం


టిజిఎస్ఆర్‌టిసి మొబైల్ లాజిస్టిక్ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**వికారాబాద్ రూరల్, ఆగస్టు9,ప్రభాతవార్త :** వికారాబాద్ పట్టణకేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో టిజిఎస్ఆర్‌టిసి మొబైల్ లాజిస్టిక్ కౌంటర్‌ను ఆర్‌టిసి అధికారులు శుక్రవారం నాడు ప్రారంభించారు. కౌంటర్ ఏజెంట్‌గా బి గోపాల్‌ను నియమించినట్లు రంగారెడ్డి మరియు నల్గొండ లాజిస్టిక్ అధికారి రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి అధికారులు భాను ప్రసాద్ చంద్రయ్య తాండూర్ డిపో విశ్వనాథ్‌గౌడ్ పరిగి డిపో వసంత్ వికారాబాద్ డిపో బస్‌పాస్ ఇన్‌చార్జి గోపాల్ పరిగి పాయింట్ కంట్రోలర్ సులోచన పట్టణ వాసులు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ చైర్లు బహూకరణ

**కేశంపేట, ఆగస్టు9,ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని పట్టువానిగూడ గ్రామపంచాయతీలోగల దేవాలయం ప్రాంగణంలో గుడికి వచ్చే భక్తులు సేద తీరేందుకు భక్తుల సౌకర్యార్థం గుడి ప్రాంగణంలో సిమెంట్ చైర్లను ఏర్పాటు చేసిన జనసేన నాయకులు జరుపుల రాజు నాయక్ ఇలాంటి సేవ కార్యక్రమాలు చేసినందుకు రాజు నాయక్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జగన్ నాయక్ గ్రామస్తులు రవి శేఖర్ రెడ్యా నాయక్ శ్రీశైలం కంతు జంగా అవినాష్ నరసింహ మహేష్ లింగం వెంకటేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఒత్తిడితోనే నీటి విడుదల

**మర్కుక్, ఆగస్టు 9 (ప్రభాతవార్త):** కొండపోచమ్మ ప్రాజెక్టు నుండి రైతులకు సాగునీరు అందించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం వల్లే ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేశారని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండపోచమ్మ ప్రాజెక్టులో ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు, రైతులతో కలిసి పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లు రైతులకు ఎంతగానో మేలు చేకూరుస్తాయని తెలియక కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్‌పై అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు దేవగనిక నాగరాజు, కనకయ్య, గంగిశెట్టి రవీందర్, అహ్మద్, స్వామి, చారి పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఎస్ఐ దామోదర్

**మర్కుక్, ఆగస్టు 9 (ప్రభాతవార్త):** మర్కుక్ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐ గా దామోదర్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధను కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్‌ను అభినందించి శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించినట్లు తెలిపారు.

# స్వచ్ఛదనం పచ్చదనంలో కానరాని పరిశుభ్రత

**ఫోటోలకు ఫోజులిస్తున్న అధికారులు**
**మీరు ఎక్కడని ప్రశ్నిస్తున్న చెత్తకుప్పలు**
**ఎన్నిమార్లు చెప్పిన పట్టించుకునే నాధుడుకరవు**


మొయినాబాద్ మండలంలో వనమహోత్సవ స్వచ్ఛదనం, పచ్చదనం కార్యాక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, పంచాయితీ అధికారులు, కార్యాదర్శులు

**మొయినాబాద్, అగస్టు 9 : ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలో స్వచ్ఛదనం పచ్ఛదనం 75వ వన మహోత్సవం కార్యాక్రమం గత 4 రోజుల నుండి పెద్ద ఎత్తున అధికారులు మండలంలో నిర్వహిస్తున్నారు, శుక్రవారం చివరిరోజు మొయినాబాద్ మండలంలో పచ్ఛదనం స్వచ్ఛదనం కార్యాక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తు అధికారులు ఫోజులిస్తున్నారు, వారి పచ్ఛదనం స్వచ్ఛదనం, పరిశుభ్రత పర్యావరణం వారి ఫోటోలకు మాత్రమే పరిమితమైందని వారి వనమహోత్సవ కార్యాక్రమాన్ని చూసి చర్చించుకుంటున్నారు, మొయినాబాద్ మండలంలో ఎక్కడా కనిపించని పచ్ఛదనం, పరిశుభ్రత, స్వచ్ఛదనం, ప్రభుత్వ అధికార కార్యాక్రమాల్లో మొక్కలు నాటుతు ఫోటోలకు ఫోజులిస్తున్న అధికారులను చూసి సిగ్గుపడుతున్న చెత్త కుప్పలు, అధికారులు మీరు ఎక్కడా అంటు ప్రశ్నిస్తున్న చెత్తకుప్పలకు నేటికి సమాదనం ఇవ్వని అధికారులు, మొయినాబాద్ గ్రామ పంచాయితీలో ఉన్న సర్వేనెంబర్ 108లో మొయినాబాద్ నుండి శంషాబాద్ ఇంటర్‌నేషనల్ ఎయిర్పోర్ట్ కు వెల్లేదారి, సురంగల్, శ్రీరామ్‌నగర్, వెంకటాపూర్ గ్రామాల ప్రధాన రహదారి, ఈ గ్రామాల నుండి నిత్యం విద్యార్ధులు, చిరు ఉద్యోగులు, ప్రయాణికులు, రైతులు నిత్యం ప్రయాణిస్తుంటారు, ఈ దారిలో గుట్టలను తలపిస్తున్న చెత్తకుప్పను ఏవరు పట్టించుకోవడంలేదు, మండలంలోని హోటళ్ళు, చిక్కెన్ షాపులు, భిర్యాని హోటల్ లో మిగిలిన వ్యర్దాలను తెచ్చి ఇష్టానుసారంగా రోడ్ల పై అడ్డు అదుపులేకుండా విరజల్లుతుంటే అధికారులు మాత్రం మోద్దు నిద్రలో ఉన్నారు, నిత్యం ఆ చెత్త నుండి విషవాయువులు విరజిమ్ముతున్నాయి, చుట్టపక్కల నివసిస్తున్న కాలని ప్రజలు, గ్రామాల ప్రజలు, ప్రయాణికులు రోగాల భారినపడి, ప్రైవేటు ఆసుపత్రుల చుట్టు ప్రధక్షనలు చేస్తున్న దిస్థితి ఏర్పడింది, అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా పెడచెవున పెడుతున్నారు, అధికారులు చెత్త కుప్ప వైపు తోంగిచూడాలని, ఆ చెత్త కుప్పకు పరిష్కారమార్గం చూసే నాదుడులేడని, చెత్త కుప్పలు సిగ్గుపడుతు అధికారులను ప్రశ్నిస్తున్నాయి, అన్నితెలిసిన అధికారులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే, అధికారులు, గ్రామ కార్యాదర్శులతో స్వచ్ఛదనం, పచ్ఛదనం పేరుతో ఆడంబరంగా సంబరాలు చేస్తు మొక్కలు నాటిన అధికారులకు మండలంలోని గ్రామపంచాయితీల్లో ఎక్కడ చెత్త ఉంది, ఎక్కడ పరిశుభ్రతలేదో తెలియాదా అంటు సామన్య ప్రజల ప్రశ్ననిస్తున్నారు, ప్రతి ఏటా రాష్ట్రంలో ఎర్పడి ప్రతి ప్రభుత్వం కోట్ల రూపాయలు కర్చుపెట్టి మొక్కలు నాటే కార్యాక్రమం నిర్వహిస్తారు, ఇది ప్రతి ప్రభుత్వానికి ఆనవాతీలా మారిందంటు ప్రజలు వాపోతున్నారు, ప్రయాణికులు, చుట్టపక్కల కాలనివాసులు, గత ప్రభుత్వం కోటి మొక్కల కార్యాక్రమం నిర్వహించి, వందల కోట్ల రూపాయలు దండుకున్నారు, గత ప్రభుత్వంలో నాటిన మొక్కలు ఏవి, ఎమాయ్యాయి, వాటి జాడ ఎక్కడా ఉందంటు ప్రశ్నిస్తున్నారు, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి స్వచ్ఛదనం, పచ్చదనం పేరుతో తిరగి మరల మొక్కల నాటే కార్యక్రమం నిర్వహిస్తు తరిగి కోట్లరూపాయలు కర్చుచేస్తున్నా, ఎక్కడి చెత్త అక్కడే, ఎక్కడి మురుగు, పెట్టి అధికారులు మొక్కలు నాటాలి, పరిశుభ్రత పాటించాలంటు ప్రజలకు స్పిచ్‌లు దంచడం ఆపాలంటున్నారు, మొక్కలు నాటే ముందు, ఇక్కడ గ్రామాల్లో నిత్యం ఇళ్ళు, ఇళ్ళు దిరిగి ట్రాక్టర్‌లలో నింపుకోని పోయే చెత్తలకు పరిష్కార మార్గం చూస్తే బాగుంటుందంటున్నారు, మొక్కల కార్యాక్రమానికి కోట్లు కర్చుచేసే బదులు చెత్తకుప్పలను రిసైకిల్ చేస్తే ఎదావిదిగా, పచ్చదనం, పరిశుభ్రత, స్వచ్ఛదనం, పర్యావరణం, మొరుగుపడుతయాని, ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు, ముఖ్యంగా మొయినాబాద్ సర్వెనెం 108లో చెత్తను వెంటనే అక్కడ నుంది తోలగించాలని ప్రయాణికులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,


మొయినాబాద్ మండలంలో పేరుకుపోయిన చెత్త


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## ఆదివాసి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కడ్తాల్,ఆగష్టు 09 ప్రభాతవార్త :** అడవులు సురక్షితంగా ఉన్నాయంటే అందులో ఆదివాసి కీలకపాత్ర అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కడ్తాల్ పట్టణ కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు తెలంగాణ గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసుల పోరాట యోధుడు కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజన విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత యూపీఏ హయాంలో సోనియాగాంధీ, మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో అటవీ హక్కుల చట్టం ద్వారా ఆదివాసీలకు భూమి మీద హక్కు కల్పించిందని అన్నారు. ఈ సందర్భంగా ఆదివాసులను సన్మానించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ముంతాజ్‌బేగం, ప్రత్యేక అధికారి రామేశ్వరిదేవి, ఎంపిడిఓ సుజాత, పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీసింగ్, టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాలరాజు, సిఐ శివప్రసాద్, ఉపాధ్యాయులు, నాయకులు బిచ్చనాయక్, వేణుగోపాల్, శంకర్, శేఖర్‌గౌడ్, అశోక్, చందోజీ పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి చేయూత

**కడ్తాల్,ఆగష్టు 09 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన తుప్పరి వెంకటయ్య నిర్మాణానికి కావలసిన 30 బస్తాల సిమెంట్‌ను రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆ ట్రస్టు ఛైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ ఆదేశాల మేరకు ట్రస్టు సభ్యులు తుప్పరి వెంకటయ్యకు అందజేశారు. రాబోయే కాలంలో కూడా మండల పరిధిలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మా సేవలు విస్తరించి మా వంతుగా సహాయం చేయడానికి సేవ చేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని ఛైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ సభ్యుల ద్వారా తెలిపారు. కార్యక్రమంలో మంగళపల్లి నరసింహ, రమేష్, కృష్ణ, పాండు, భీమన్‌పాండు, వెంకటేష్, అంజి, శ్రీకాంత్, సురేష్‌చందర్, శ్రీశైలం, శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అలీమ్ కో క్యాంప్

**బొంరాస్‌పేట్,అగష్టు 9ప్రభాతవార్త** వికారాబాద్‌జిల్లా కేంద్రంలోని సర్వశిక్ష అభియాన్(ఎస్ఎస్ఎ) అద్వర్యంలో ప్రతి సంవత్సరం అగష్టు 27న నిర్వహించే ప్రత్యేక క్యాంపుకు ప్రతి పాఠశాలలో ఉన్న ప్రత్యేక అవసరాలు గలిగిన అంగవైకల్యం,బుద్ధిమాంధ్యం,వినికిడి లోపం,మాట్లాడలేకపోవడం,అంధత్వం మొదలగు విద్యార్దులు ఎవరైనా సరే ఈ క్యాంపును వినియెగించుకోవాలని ఇంక్లూజివ్ ఎడ్యూకేషన్ రిసోర్స్ పర్సన్(ఐఈఆర్‌పీ)స్పెషల్ ఎడ్యూకేషన్ ఉపాధ్యాయులు వేణుగోపాల్ తెలిపారు.టేకుల గడ్డ తండా పాఠశాలను సందర్శించి ఇషాని నడవలేకపోవడంతో శ్వేత మాట్లాడలేకపోవడం మొదలగు ఇబ్బందుల్లో ఉన్న విద్యార్దులను క్యాంపుకు తీసుకురావాలని తెలిపారు. విద్యార్దులకు క్యాంపు ద్వారా ట్రైసైకిల్ హియరింగ్ బర్డ్స్ స్పీకింగ్,లిజనింగ్ తదితర పరికారాలను అందజేస్తారని తెలిపారు.క్యాంపుకు వచ్చే తల్లిదండ్రులు విద్యార్దులు ఆదాయ దృవపత్రం,అధార్‌కార్డ్ జిరాక్స్,డిసెబిలిటీ సర్టిఫికెట్,ఫోటోలు,ఎన్‌రోల్మెంట్ యుడిఐడి దృవపత్రాలను స్క్రీనింగ్ టెస్ట్‌లో సమర్పించాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు గౌరారం గోపాల్,అంగన్‌వాడీ టీచర్‌లు భాగ్యలక్ష్మీ,ఆయా బుజ్జిభాయి,ఏజెన్సీ వర్కర్‌లు జెమినీ భాయి,తల్లిదండ్రులుసోమ్లా శాంతి తదితరులు ఉన్నారు.

## పోచారంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 9, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో దాదాపు పది లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులను చైర్మన్ బి. కొండల్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పోచారం నుండి సంస్కృతి టౌన్‌షిప్ వరకు సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన వారిలో చైర్మన్‌తో పాటు పి. వేమన రెడ్డి, ఏఈ. మహిపాల్, నాయకులు బి. జగన్‌మోహన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఆమనగల్లులో జెండా ఎగురవేస్తున్న యువజన కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలు

## ఘనంగా యువజన కాంగ్రెస్ దినోత్సవం

**ఆమనగల్లు, ఆగస్టు09, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో శుక్రవారం యువజన కాంగ్రేస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యువజన కాంగ్రేస్ పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన వేడుకలకు జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల రవికాంత్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసంధర్భంగా రాజీవ్ చౌరస్తా సమీపంలో యువజన కాంగ్రేస్ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. ఈసంధర్బంగా శ్రీకాంత్ మాట్లాడుతూ యువజన కాంగ్రేస్ బలోపేతమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడంలో యువజన కాంగ్రేస్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు అనిల్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు వస్పుల శ్రీశైలం, సీనియర్ నాయకులు ఖాదర్, విజయ్, కొప్పు రాఘవేందర్, కరీం, గాజుల సురేష్, రహీం, రాగ్య, ఫిరోజ్, మహేశ్, అభినవ్‌రెడ్డి, దళపతి, కొండల్‌రెడ్డి, ఇమ్రాన్‌బాబా, వినోద్‌కుమార్, మహేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

**కొడంగల్‌లో..**



కస్తూర్బాగాంధీ పాఠశాలలో మొక్కలు నాటుతున్న జాతీయ కోఆర్డీనేటర్

**కొడంగల్,అగష్టు 9ప్రభాతవార్త** యువజన కాంగ్రేస్ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ కోఆర్డీనేటర్ కృష్ణంరాజు అద్వర్యంలో కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని గాంధీనగర్‌లో జెంఢాను అవిష్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఎంతోమంది సామాన్య కుటుంబంలో పుట్టి యువజన కాంగ్రేస్ పార్టీతో అత్యున్నతమైన స్దానం పొందడం జరిగిందన్నారు.యువజన కాంగ్రేస్ పార్టీలో పనిచేయడం వల్ల రాష్ట్ర,జాతీయ స్దాయిలో గుర్తింపు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.దేశంలో ఉన్నతమైన స్దానంలో ఎంపీలు,ఎమ్మెల్యేలు ఉన్నతమైన పదవులు కూడా చేస్తున్నారని అన్నారు.అనంతరం విద్యార్దులకు సీ ్వట్లు పంచిపెట్టారు. అనంతరం కొడంగల్ కస్తూర్బాగాంధీ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, యూత్ కాంగ్రేస్ వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎం.వెంకటేశం, సభ్యులు ఎస్.భాస్కర్,జూనియర్ కృష్ణంరాజు, జి.మల్లేష్,ఎం.రామకృష్ణ, ఎస్,హర్షవర్ధన్,ఎం,హరికృష్ణ,శ్రీకాంత్,జి.శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైను కలిసిన బీజేపీ నాయకులు

**కొడంగల్,అగష్టు 9ప్రభాతవార్త**

కొడంగల్ ఎస్సై ్గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకగా కలిశారు. శుక్రవారం స్దానిక పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు చిట్లపల్లి కరాటే శ్రీనివాస్ నూతన ఎస్సై సత్యనాయణను శాలువాతో సన్మానించారు.ఈ సందర్బంగా కొడంగల్ మండలంలోని అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులను సమానంగా చూడాలని కోరారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్థులు, తదితరులు

## ఉద్యోగికి నిబద్ధతతే... గుర్తింపు

**ఎంఈఓ శంకర్ రాథోడ్**

**షాద్‌నగర్, ఆగస్టు 9, (ప్రభాతవార్త) :** విధి నిర్వహణలో ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని, ఉద్యోగి వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు అదే వస్తుందని ఫరూఖ్‌నగర్ ఎంఈఓ శంకర్‌రాథోడ్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా బదిలీ అవుతుండటంతో పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెలుతున్న ఉపాధ్యాయులు గీత, శ్రీదేవి, వందన, బుగ్గమ్మ, జ్యోతిలక్ష్మీ, గీతమ్మలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ శంకర్‌రాథోడ్ మాట్లాడుతూ... విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని, ఉద్యోగి జీవితంలో బదిలీలు సర్వసాధారణమని అన్నారు. ఉపాధ్యాయులు ఎక్కడికి బదిలీ అయిన అక్కడి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాడానికి కృషి చేస్తారని అన్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు క్రమశిక్షణ అలవార్చుకునేలా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం ఈ పాఠశాలకు బదిలీపై వచ్చిన కృష్ణమ్మ, మాలతి, స్వప్న, రేణుక, ప్రవీణ్‌కుమార్‌లను గ్రామపెద్దలు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి సాయిప్రసాద్‌యాదవ్, మాజీ ఎంపిటీసీ కావలి శ్రీశైలం, మాజీ సింగల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, సంజీవయాదవ్, మధుకర్‌గౌడ్, శ్రీశైలం, ప్రధానోపాధ్యాయురాలు సక్కుబాయి, ఉపాధ్యాయులు అర్జున, తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో స్వచ్ఛదనం.. పచ్చదనం


నాగారంలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,ఆగస్టు9,ప్రభాతవార్త:** "స్వచ్ఛదనం=పచ్ఛదనంలో భాగంగా ప్రభుత్వ సంస్దలను శుభ్రం చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ప్రైమరీ స్కూల్,అంగన్‌వాడీలను శుభ్రం చేయడంతో పాటు ఎండిపోయిన చెట్లను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రౌండ్ వాటర్ స్పెషల్ ఆఫీసర్ రేవతి, కమీషనర్ రాజేంద్రకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓను సన్మానించిన మాజీ ఎంపిటిసి


మండల ఎంపిడిఓ గ్యామాను సన్మానిస్తున్న మాజీ ఎంపిటిసి వెంకట్‌రెడ్డి

**కీసర,ఆగస్టు9,ప్రభాతవార్త:** ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా మండల ఎంపిడిఓ గ్యామాను బోగారం మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదువుకుని ఎంపిడిఓ స్దాయికి ఎదిగిన గ్యామాను సన్మానించడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. నేటి యువత మత్తు పదార్దాలకు దూరంగా ఉండి కష్టపడి చదువుకుని మన ఎంపిడిఓగా ఉన్నత స్దాయికి ఎదగాలని అన్నారు. భారత ప్రధాని మోడీ పేద కుటుంబంలో పుట్టిన గిరిజన బిడ్డ ద్రౌపతి ముర్మును దేశ రాష్ట్రపతిగా చేయడం జాతికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది శ్రీనివాస్, దుర్గం వేణుగోపాల్, నాగరాజు, జైపాల్ గోసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో స్వచ్ఛదనం-పచ్ఛదనం

**శామీర్‌పేట, ఆగస్టు 9, ప్రభాతవార్త** స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగ హకీంపేట్‌లో (9వవార్డులో) వనమహోత్సవాన్ని పురస్కరించుకుని తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు మొక్కలను నాటారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని 9వ వార్డులో హకీంపేట్ ఫేజ్-2 శివగణేశ్ కాలనీలో చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్ సురేశ్, పలువురు కలిసి మొక్కలను నాటారు. ఆ తరువాత స్వచ్ఛదనం-పచ్ఛదనం, పరిశుభ్రత విషయాలపై ప్రజలకు సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావుతో పాటు కౌన్సిలర్ సురేశ్, వార్డు ఆఫీసర్ పురుషోత్తం, ప్రేమ, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగ స్వచ్ఛదనం-పచ్ఛదనం, వనమహోత్సవం సందర్భంగ 1వ వార్డులోనూ మొక్కలను నాటారు. కాలనీవాసులతో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ సాంస్కృతిక వారధి వారి బృందంచే చెట్ల పరిరక్షణ,ప్రాధాన్యతపై పాటల రూపంలో చైతన్యపరిచారు. 4వ వార్డులో పార్కు స్థలంలో మొక్కలను నాటారు. పల్లవి ప్రోగ్రేసీవ్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సన్మాన కార్యక్రమం జరిగింది. దీనిలో కౌన్సిలర్లు ఎస్.మధుసూదన్‌రెడ్డి, బి.రాజుకుమార్‌యాదవ్, పలువురు పాల్గొన్నారు. తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ వార్డులలో స్పెషల్ ఆఫీసర్ వీణ, కమిషనర్ వెంకటగోపాల్ పలువురు కౌన్సిలర్లు, మేనేజర్ శ్రవణ్‌కుమార్, డిఇ సునీత, పలువురు అధికారులు, సిబ్బంది, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**లాల్‌గడిమలక్‌పేట్‌లో ..**

లాల్‌గడిమలక్‌పేట్‌లో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం సందర్భంగ వివిధ వార్డులలో, పాఠశాల ఆవరణలో పలువురు మొక్కలను నాటారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం ఘనంగ జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో మానవహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. శామీర్‌పేట మండల స్పెషల్ ఆఫీసర్ సైదులు, ఎంపిడిఓ మమతాబాయి, ఎంపిఓ వినూత్నరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.